
2 లో..

ఉన్నత లక్ష్యాలు పెంచుకొని సాధించేందుకు కృషి చేయాలి

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజీలు : 14



## సెల్లార్‌లలో పార్కింగ్ మాత్రమే నిర్వహించాలి

- ఎటువంటి దుకాణ సముదాయాలు నెలకొల్పరాదు
- ఒకవేళ నెలకొల్పితే అట్టి దుకాణాలను సీజ్ చేస్తాం
- పలు షాప్ యాజమాన్యాలకు. నోటీసులు జారీ
- లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ భాస్కరరావు

2 లో..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**పూర్తి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పూర్తి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె శాలిగౌరారం మండలం, అడ్లూరు, తుడిముడి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అడ్లూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ఇప్పటివరకు ఎంత దాన్యం సేకరించారని......? మిల్లులకు ఎంత మొత్తం పంపించారని.....? సౌకర్యాలు ఎలా ఉన్నాయని.....? కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సరైన తేమ రానందున మిల్లులకు ధాన్యం పంపలేదని నిర్వాహకులు కలెక్టర్ కు తెలుపగా, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. మిల్లర్ల వద్ద ...మిగతా 2లో

## జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**మునగాల అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల కేంద్రంలోని స్థానిక న్యూ ప్రజ్ఞ హై స్కూల్ ను సూర్యపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ , డీఎస్ఓ డిఓ దయారాణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా విద్యార్థులు ఎలా చదువుతున్నారు అని అడిగి తెలుసుకుని ,పాఠశాల తరగతి గదులను, రికార్డ్స్ ను పరిశీలించారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ నరసింహ

**తుంగతుర్తి, అక్టోబర్ 16,(ప్రజా జ్యోతి):**

ఫైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మికంగా విజిట్ చేసి పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. గంజాయి, మారకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఈ. సైదులు, ఏఎస్ఐ రామకోటి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మారేపల్లికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**రామన్నపేట,అక్టోబర్ 16 ప్రజా జ్యోతి**

మండలంలోని కొమ్మయిగూడెం గ్రామానికి చెందిన మల్లికార్జున విద్యాసంస్థల అధినేత మారేపల్లి మల్లారెడ్డికి లీడ్ ఇండియా డా.ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు దక్కింది. బుధవారం నాడు హైదరాబాదులోని రవీంద్రభారతిలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ట్రస్మా రాష్ట్ర శాఖ ప్రభుత్వ సలహాదారు సతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.




## సాగర్ జలాశయానికి తగ్గిన కృష్ణమ్మ జల సవ్వడి


2 లో..

# సెల్లార్ లలో పార్కింగ్ మాత్రమే నిర్వహించాలి

**ఎటువంటి దుకాణ సముదాయాలు నెలకొల్పరాదు**

**ఒకవేళ నెలకొల్పితే అట్టి దుకాణాలను సీజ్ చేస్తాం**

**పలు షాప్ యాజమాన్యాలకు. నోటీసులు జారీ**

**లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**భువనగిరి,అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి**



)నేడు భువనగిరి పురపాలక సంఘం యందు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),మరియు పురపాలక సంఘ ప్రత్యేక అధికారి శ్రీ ఏ భాస్కర రావు అధ్యక్షతన కౌన్సిల్ హాల్ యందు పట్టణంలోని సెల్లార్ కలిగి ఉన్నటువంటి భవన యజమానులు,మరియుజన్మభూమి షాపుల లీజుదారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మరియు ప్రత్యేక అధికారి మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో అను మతులు,కలిగియున్న సెల్లార్ భవనాలు వారందరూ తమ సెల్లార్ను కేవలం పార్కింగ్ కొరకే వినియోగించాలని మరియు ఇతర ఏ అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు. ఒకవేళ సదరు సెల్లార్ను ఇతర వినియోగం కొరకు వినియోగిం చినచో అట్టి భవనాలను సీజ్ చేయబడతాయని హెచ్చరిం చడం జరిగింది. అంతే కాకుండా,స్థానిక జగదేవ్ పూర్ చౌరస్తా వద్ద గల జన్మభూమి మడుగులను,ఎవరికైతే లీజ్ నిమిత్తం కేటాయించబడినదో అట్టి లీజు దారుడు మాత్రమే వినియోగించుకోవాలని,ఆ విధంగా కాకుండా సదరు షాపును,సబ్ లీజ్ నిమిత్తం వేరే వారికి ఇచ్చిన ఎడల, సదరు లీజ్ ను రద్దు గావించి ఇతరులకు కేటాయిం చబడునని తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం సదరు షాపులలో లీజుంటున్న వారందరూ,వారి వారి యొక్క షాపు,పన్నులను సకాలంలో చెల్లించగలరని మరియు ఎక్కువ,మొత్తంలో బకాయి ఉన్నవారు రెండు లేదా మూడు దఫాలుగా చెల్లించ గలరని తెలిపినారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ జి,రామలింగం మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఉన్నత లక్ష్యాలు పెంచుకొని సాధించేందుకు కృషి చేయాలి

**కోదాడ టౌన్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):**

జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం కోదాడ పట్టణం లోని బాలాజీ నగర్ లో కే ఆర్ ఆర్ జూనియర్ కళాశాల, జడ్పీ హెచ్ ఎస్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ లను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై మోటివేషన్ చేశారు. కే ఆర్ ఆర్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని ఇంటర్ లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఈ సంవత్సరం కుడా అలాగే కొనసాగించి మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కష్టపడాలని అన్నారు. జీవితంలో ముఖ్యమైన అంశాలకీ సంబంధించి జీవితంలో స్థిరపడిన పెద్దల సలహాలు తీసుకోని 5 సంవత్సరాల తర్వాత భవిష్యత్తులో ఎలా స్థిరపడితే బాగుంటుందో ఇంటర్లోనే నిర్ణయించుకొని దానికి తగ్గట్టుగా కార్యాచరణ మొదలు పెట్టాలని అలాగే ప్రతి ఒక్కరికి వేరువేరు లైఫ్ స్టైల్స్ ఉంటాయని దానికి తగట్టుగా ఆప్షన్స్ ఎంచుకోవాలని చెప్పారు. విద్యార్థుల సామర్థ్యంను బట్టి భవిష్యత్ ఉంటుంది కాబట్టి ఎంచుకున్న సబ్జెక్ట్స్ పై నాలేడ్జ్, స్కిల్స్, పర్సనాల్టీ పెంచుకోవటం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి సమయపాలన పాటించాలని అన్నారు. టాయిలెట్స్



కావాలని అధ్యాపకులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా త్వరలో పనులు ప్రారంభించాలని డి ఈ రమేష్ ని ఆదేశించారు. తదుపరి జడ్పీ హెచ్ ఎస్ ని సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రలోని చిన్నారులతో ముచ్చటించారు. వారి పేర్లు



అడిగి తెలుసుకున్నారు. పిల్లలు మంచిగా పాటలు పాడటంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం కొరకు తయారు చేసిన అన్నం, కూరలను పరిశీలించి మెను ప్రకారం నాణ్యత పాటిస్తూ రుచి కరంగా వంటలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి,అధ్యాపకులు పిచ్చిరెడ్డి, ఎం ఈ ఓ సలీం షరీఫ్,ప్రధాన ఉ ఇందిరా,వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు , ఆర్ ఐ రాజేష్ అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట హాజరయ్యారు.

# సాగర్ జలాశయానికి తగ్గిన కృష్ణమ్మ జల సవ్వడి

**ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ను మూసి వేసిన అధికారులు**

**ప్రాజెక్టు జలవిద్యుత్ కుడి ఎడమ కాలువ ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల**

**జలాశయం నీటిమట్టం 589.30 అడుగులకు చేరుకుంది**

**నాగార్జునసాగర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ జలాశయానికి తగ్గిన కృష్ణమ్మ జలసవ్వడి గురువారం సాయంత్రానికి సాగర్ ప్రాజెక్టుకు స్వల్పంగా వరద నీరు,తగ్గడంతో ప్రాజెక్ట్ అధికారులు క్రస్ట్ గేట్లను మూసివేశారు ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుజలవిద్యుత్ కేంద్రాల ద్వారా నీటి విడుదల కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 53,805, క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,సాగర్ ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్,కుడి,ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా ప్రస్తుత నీటిమట్టం 589.30,అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 309.9534,టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిలువ ఉంది,కుడి కాల్వ ద్వారా 10,040,క్యూసెక్కులు ఎడమ కాల్వ ద్వారా 7,852 క్యూసెక్కులు మెయిన్ పవర్ హౌస్ ద్వారా 34,713 క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 1200, క్యూసెక్కులు వరద కాలువ నీటి విడుదలను నిలిపివేశారు,ప్రాజెక్ట్ నుంచి పూర్తిస్థాయి నీటి విడుదల 53,805,క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవు తుంది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా రైతులు పాటించాలని ఆమె కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన 17% తేమ రాగానే కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణమే మిల్లులకు పంపించాలని, నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు సైతం తక్షణమే వారి మిల్లులలో దించుకోవాలని ఆదేశించారు. తుడిమిడి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇందుకుగాను ఎక్కువ తేమ లేకుండా, తాలు, తరుగు లేకుండా సరైన తేమ శాతంతో ఉన్న ధాన్యాన్ని కొనే విధంగా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాన్స్పోర్ట్ సమస్యలు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఇందుకుగాను ముందుగానే అవసరమైన లారీలు, గన్ని బ్యాగులు, ఇతర సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ధాన్యాన్ని శుభ్రపరచిన తర్వాత సరైన తేమ ఉందని నిర్ధారించుకున్న తర్వాత ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలని, లారీల కొరత రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పీహెచ్ సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, అవుట్ పేషెంట్ల వివరాలు, మందులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వంటగదిని, పరిసరాలను పరిశీలించిన అనంతరం విద్యార్థినిలతో ముచ్చటించారు. కంప్యూటర్ నేర్చుకుంటున్న విద్యార్థినిలతో ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పాఠశాలలో మరమ్మతుల అవసరం ఉందని పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసం లో భాగంగా నిర్వహించిన సీమంతం కార్యక్రమానికి ఆమె హాజరై గర్భిణీ స్త్రీలకు సీమంతం కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# శ్రీరామ్ సాగర్ రెండో దశ కాల్వ కు ఆర్ డి ఆర్ పేరు పెట్టడం సరికాదు

## కొలిశెట్టి యాదగిరిరావు.. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు

**తుంగతుర్తి, అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి):**

దామోదర్ రెడ్డి సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువకు ఆర్డిఆర్ నామకరణం చేయడం సబబు కాదని వెంటనే అతి జీవోను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాలకు సాగునీరు తాగునీరు సమగ్రంగా అందాలంటే శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువను తీయాలని పార్లమెంటులో మాజీ ఎంపీ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆయన ఎంపీగా ఉన్నప్పుడు పలుసార్లు పోచంపాడు కాలువల ద్వారా నీరు అందించాలని డిమాండ్ చేసే దాంట్లో స్వర్గీయ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఎనలేని కృషి చేశాడని అందుకే ఈ రెండో దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెడితేనే అది సార్ధకతవుతుందని ఆయన అన్నారు భీమిరెడ్డి నరసింహారెడ్డి భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఈ ప్రాంతంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. ప్రజాప్రతినిధిగా అయిన తర్వాత నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతూ తాను ఎన్నుకున్న ప్రజల కోసం మంచి చేయాలనే దృక్పథంతో ఎల్లవేళలా ప్రజా సమస్యల మీద సమగ్రమైన అవగాహనతో ఉండేవాడని ఈ ప్రాంతం ఎడారిగా మారుతుందని మిట్ట ప్రాంతంగా ఉన్నటువంటి తుంగతుర్తి సూర్యాపేట లలో శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువను పూర్తి చేస్తేనే ఇక్కడి రైతాంగం పంటలు పండించుకుని సంతృప్తిగా ఉంటారని భావించి గోదావరి జలాలను రప్పించడం కోసం అలుపెరుగని పోరాటాలు చేశాడని అన్నారు. తద్వారా వలసలు పోతున్న కూలీలకు ఉపాధి దొరుకుతుందని ఆయన మనసులో ఆవేదనతో అప్పుడున్న పాలకులను మెప్పించడం కోసం ఎంతో కృషి చేశాడని అన్నారు. నాటి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ చేపట్టడం తిరుమలగిరి ప్రగతి నగర్ వద్ద శిలాఫలకం వేసి ప్రారంభింపజేశాడని అన్నారు. అప్పటి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో కాలువ నిర్మాణ పనులు ఆగిపోయాయని అన్నారు. దీంతో గోదావరి జలాల ను రప్పించడం కోసం ఆయన ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. లోపం ఉండడం వల్ల ఆగిపోతే రాస్తారోకాలు. భీమిరెడ్డి నరసింహారెడ్డి శ్రీరాంసాగర్ జలాల కోసం అలుపెరుగని పోరాటం చేశాడని ఆయన ద్వారానే ప్రభుత్వాలు దిగివచ్చి ఈ కాలువను పూర్తి చేశారని అన్నారు. భీమిరెడ్డి త్యాగాలు ఆయన చేసిన పోరాటాలు ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. అందుకే ఏ ప్రభుత్వం వచ్చినా ఏ నాయకుని అడిగిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు రెండవ దశ కాలువకు భీమిరెడ్డి పేరు పెడితే అభ్యంతరం చెప్పారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా తొందరపాటు నిర్ణయంతో రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడం సమంజసం కాదని అన్నారు వెంటనే ఆ జీవోను విరమింపజేసే వరకు వామపక్షవాదులు, అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల నాయకులు, నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, జోగునూరి సుందర్ రావు, తునికి సాయిలు, రైతు సంఘం నాయకులు పల్లా సుదర్శన్, ఉప్పలయ్య, సిపిఐ నాయకులు కోట రామస్వామి, సి పి యు ఎస్ నాయకులు మట్టపల్లి లింగయ్య, సిపిఎం నాయకులు విష్ణుమూర్తి, బోనాల వెంకన్న, ఉప్పుల సోమయ్య,పాల బిందెల జానయ్య, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 18 న నిర్వహించే బీసీల బంద్ విజయవంతం చేయండి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్



**కోదాడ టౌన్,అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకి 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు లో స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈ నెల 18 న నిర్వహించే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో సకల జనులు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్ అన్నారు. స్థానిక పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వెంకన్న గౌడ్ మాట్లాడుతూ బీసీలకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, కోర్ట్ లలో క్లియర్ చేసిన తర్వాతనే నిర్వహించాలి అని, డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ ఇచ్చాక, కులగణన లెక్క తీసిన తర్వాత మా జనాభా 56 శాతం ఉంటే కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన కూడా కొంత మంది ఓర్వలేక పోతున్నారు అని అన్నారు. మేము ఏమైనా ఎమ్మెల్యే, ఎంపీ మంత్రి పదవి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పదవులు, అడుగుతున్నామా అని, కేవలం సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్ లు మాకు ఇస్తుంటే ఓర్వకుండా కోర్ట్ లలో కేసులు వేసి మా నోటికాడి ముద్దను లాగివేస్తున్నారు అని అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇస్తే మేమేమైన అడ్డుపడ్డమా అని ప్రశ్నించారు. జీఓ నెంబర్ 9 పై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో మారిజర్వేషన్ల జోలికి ఎవ్వరు రావొద్దని,42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఈ నెల 18 న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో అందరూ పాల్గొని, ఈ బంద్ కి విద్య సంస్థలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆర్టీసీ, సకల జనులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐతగోని జనార్దన్,జాతీయ నాయకులు సిరికొండ శ్రీనివాస్, మేకల లక్ష్మయ్య, సత్యనారాయణ యాదవ్, కాశయ్య గౌడ్, నాగేశ్వరరావు, కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తలను కడుపులో పెట్టుకుంటాం...!

## పార్టీ వెన్నుపోటుదారుల భరతం పడతాం...!!

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ):**




కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టి చూసుకుంటామని అదేవిధంగా పార్టీలో ఉండే వెన్నుపోటుదారుల భరతం పడతామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. గురువారం పట్టణంలోని రాజీవ్ భవన్ లో డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలన్నారు. కానీ కొందరు పార్టీలో ఉంటూనే వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరి జాతకాలు తనకు తెలుసన్నారు. తాను రైతాంగం కోసం రెండు కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి ఇవ్వటంపై కూడా ప్రతిపక్షాలతో కలిసి కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంతవరకు ఒక్క రూపాయి కూడా అవినీతికి పాల్పడలేదని, పాల్పడినట్లు ఎవరైనా నిరూపిస్తే దేనికైనా సిద్ధం అంటూ సవాల్ విసిరారు. తన కుటుంబ సభ్యుల పేరు మీద 165 లారీలు ఉండగా వాటిలో 92 లారీలు అమ్ముకొని ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న వ్యక్తిత్వం తనదన్నారు. ప్రతి నాయకుడు ప్రజా సంక్షేమం కోసం, నమ్ముకున్న పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన మొదటి నుండి వేలాదిగా నియోజకవర్గ ప్రజలు కుల మతాలకతీతంగా తనకు వెన్నంటి నిలిచారని, నమ్ముకున్న ప్రజలను పొమ్ము చేసే పనులు తాను ఎన్నటికీ చేయబోనని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మరో 300ఇళ్ళు అదనంగా తీసుకొచ్చామన్నారు. చివరి శ్వాస వరకు పార్టీ ప్రజల అభివృద్ధి కోసమే తాను పనిచేస్తానని అన్నారు. పార్టీలో వెన్నుపోటుదారులు తమకు తామే రాజకీయ సమాధిచేసుకుంటున్నారని ఇది తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు పదవులు దక్కుతాయని అన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలకు గుండాల ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక

గుండాల అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):

గుండాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న అల్లె అనుష్క జిల్లాస్థాయి కబడ్డీలో పాల్గొని ఉత్తమ ప్రతిభని కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎన్నికైంది. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 10 నుండి 12వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని ప్రశంసా పత్రం అందుకొన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థులు కొర్న సాత్విక్, పి. మాళవికలు జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అండర్-19 వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి. మహేష్ ను ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ జి రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అక్రమ దందాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## ఆర్టీఐ యాక్ట్ 2005 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు కూనపురెడ్డి సంతోష్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):**

అక్రమ దందాలు చేసే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ యాక్ట్ 2005 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షులు కూనపురెడ్డి సంతోష్ డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీఐ యాక్ట్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేనంటే నచ్చని వారే నాపై కావాలని విమర్శలు చేస్తున్నారని బుధవారం సూర్యాపేట పట్టణానికి చెందిన ఓ విలేఖరి నాపై అసత్య ఆరోపణలు చేస్తూ వాట్సాప్ గ్రూప్ లలో మెసేజ్ లు పంపించాడని వాపోయారు.అధికారులు,సంస్థల నుంచి సమాచారం రాబట్టేలా కొంతమందితో కలిసి ఆర్టీఐ సొసైటీ ఆర్టీఐ యాక్ట్ 2005 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీని ఏర్పాటు చేశామని తెలిపారు.మా సొసైటీ ద్వారా ఏ ప్రభుత్వాధికారి నుంచి అయినా సమాచారం రాబట్టే హక్క తమకు ఉందని సమాచారం ఇవ్వని వ్యక్తులపై ప్రభుత్వ కార్యాలయాలు తప్పులు చేస్తున్న అధికారులపై సెక్షన్ 44 (3) ప్రకారం సెక్షన్ 20 క్లాస్ (1) లేదా 2 కింద ఉన్నత న్యాయస్థానం ద్వారా చర్యలు తీసుకునే విధంగా న్యాయస్థానం ద్వారా ముందుకు వెళ్తామని తెలిపారు.ఇదే క్రమంలో ఏ ప్రభుత్వ అధికారైన నాకు డబ్బులు ఇచ్చినట్టు నిరూపిస్తే నేను దేనికైనా రెడీ అని,ఇటీవల కొంతమంది నకిలీ విలేకరులు ప్రభుత్వ అధికారులను బెదిరించి,డబ్బులు వసూలు చేయడం పరిపాటి అయిందని మరి కొంతమంది ఉన్నతాధికారిని అడ్డుపెట్టుకుని అక్రమంగా ఇసుక తరలించుకొని భవనాలు నిర్మించుకున్నారని కొంతమంది వ్యాపారస్తులు ప్రభుత్వ అధికారులను బెదిరించి వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పారు.రైతులకు పాస్ పుస్తకాలు ఇస్తామని డబ్బులు తీసుకొని వారికి పాసు బుక్కులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇదే విషయంపై ప్రశ్నించేందుకే నాపై విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు.ఓ విలేకరి యాడ్స్ పేరుతో దొంగ బిల్లులు ఇస్తూ లక్ష రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు.నాపై ఆరోపణలు చేసిన వ్యక్తిపై పరువునష్టం దావా వేయనున్నట్లు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లకు భారత కమ్యూనిస్టు పార్టీ మద్దతు



**గుండాల,అక్టోబర్ 16(ప్రజా జ్యోతి) :**

గుండాల మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయాన్ని సిపిఐ పార్టీ స్వాగతిస్తున్నామని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. బీసీలకు సముచిత హక్కులు కల్పించడంలో బిజెపి ద్వంద్వ వైఖరిని అవమానకరమని పేర్కొన్నారు.అలేరు నియోజకవర్గ అభివృద్ధి విషయాన్నీ ప్రస్తావిస్తూ, గంధమల్ల చెరువును రిజర్వాయర్‌గా మలచి సాగునీరు అందించేందుకు మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి పోరాటం చేశారని, కానీ ఏ ప్రభుత్వం వచ్చినా గుండాల మండలానికి సాగునీరు అందించడంలో విఫలమైందని అన్నారు. నవాబుపేట రిజర్వాయర్ నుండి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని కోట్ల రూపాయలు ఖర్చు చేసి పనులను మధ్యలో వదిలేశారని, వెంటనే కాల్వల నిర్మాణ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, అర్హులైన వారికి పెన్షన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగే ఈ నెల 18న రాష్ట్ర బంద్‌కు సిపిఐ పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని యానాల దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడ చందయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల నాయకులు దయాకర్ రెడ్డి, బక్కయ్య, గుర్రం మోహన్ రెడ్డి, ఉప్పల కొమురయ్య, జోసెఫ్, ఆర్. యాదయ్య, శ్రీను, బత్తుల కృష్ణ, హరి, శివరాత్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు,బాలింతలకు, పోషకాహారం అందించాలి ఏసీడీపీఓ సువర్ణ



**నిడమనూరు,అక్టోబర్16(ప్రజాజ్యోతి)**

:గర్భిణీలకు,బాలింతలకు,పోషకాహారాలు స్వీకరించాలని ఏసీడీపీఓ సువర్ణ అన్నారు.గురువారం మండలంలోని ముకుందాపురం అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శ్రీమంతాలు,అక్షరాభ్యాసం , అన్నప్రాసన లు నిర్వహించారు..ఈ సందర్భంగా ఏసీడీపీఓ సువర్ణ ,సూపర్వైజర్ ఫరీద లు హాజరైయ్యారు .అనంతరం వారు మాట్లాడుతూ పోషణ అభియాన్ గురించి వివరించారు .అదేవిధంగా హెల్తీ ఫుడ్ ఆరోగ్యంగా ఉండటం కోసం గర్భిణీ బాలింతలు 0,2,3 సంవత్సరాల తల్లులు, పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత న్యూట్రిషన్ ఫుడ్ గురించి యొక్క ప్రాధాన్యత తెలియ పరిచారు.అదేవిధంగా పిల్లలకు ప్రతినెల బరువులు తూచి వారి బరువు పెరిగేలా ప్రతినెల అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే బాలామృతం తినిపించవలసిందిగా కోరారు .గర్భిణీలు బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు . ఆకుకూరలు, కూరగాయలు ,పాలు, పండ్లు, పోషక విలువలు ఉన్నటువంటి పోషక పదార్థాలు మిల్లెట్స్ ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. బయట ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లులు,పిల్లలు మరియు అంగన్వాడీ టీచర్లు మునెమ్మ,ప్రేమలత, జ్యోతి ,వరలక్ష్మి , సరస్వతి ఉపేంద్ర , పంచాయతీ సెక్రెటరీ వెంకట్ రావు , ఏఎన్ఎం సుచిత్ర ,ఆశ గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**గుండాల అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి యాకూబ్ మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి రైతులందరు తమ పశు వులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు మండలంలోని రైతులు సీజన్ వ్యాధులు నివారణ టీకాలు పశు వులకు వేయించాలని అన్నారు కార్యక్రమంలో భాగంగా సుమారు 289 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు గోపాలమిత్రలు గోవిందు, కిష్టయ్య , శ్రీను,నరేష్,శేఖర్ సోమశేఖ పాల్గొన్నారు.



# చలో రాజ్ భవన్ ను జయప్రదం చేయాలి: సిపిఎం

నిడమానూరు, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):బీసీలకు 42% రిజర్వేషన్లకై సీపీఎం ఆధ్వర్యంలో అక్టోబర్ 17న నిర్వహించ తలపెట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గురువారం నిడమానూరు లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీనుమాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును గవర్నర్ ఆమోదం తెలపకుండా, రాష్ట్రపతికి పంపడం, రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉండటం, పార్లమెంటులో ఆమోదం తెలిపి రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్లు అమలయేటట్లు పోరాటం చేయాలని కోరారు. బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని అక్టోబర్ 17న సిపిఎం ఆధ్వర్యంలో తలపెట్టిన చలో రాజ్ భవన్ ను, 18వ తేదీన బీసీ సంఘాలు, బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు సామాజిక శక్తులు, బీసీ వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, కోమాండ్ల గురువయ్య, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, వింజమూరి పుల్లయ్య తదితరులు ,పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ ఆలంపల్లి మైసయ్య పరామర్శ



నిడమనూరు, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి)

: నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఆలంపల్లి మైసయ్య ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలిసిన నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం గురువారం మైసయ్య ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు మేరెడ్డి వెంకట రమణ, ఆలంపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# ఈ నెల 18న బీసీ రిజర్వేషన్ బంద్ కు పూర్తి మద్దతు.

## బీసీలబంద్ కు అందరూ సహకరించాలి బి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమానంద్.

కోదాడ టౌన్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి ):

స్థానిక కోదాడ పట్టణంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ వద్ద బిఎస్ఎఫ్ఐ బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ లకు సంబంధించి 18 వ తారీఖున బంద్ కు బిఎస్ఎఫ్ఐబహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పూర్తి మద్దతు ఇస్తున్నట్లు బి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమానంద్ మీడియా సమావేశంలో తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని, ఎవరి జనాభా ఎంత ఉన్నారో వారికి అంతే వాట ఇవ్వాలంటూ కాన్షీరామ్ చెప్పిన విధంగా బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలని బి ఎస్ ఎఫ్ ఐడిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ నెల 18 న జరిగే



రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు బీసీలు అంత మద్దతు తెలుపుతూ ముందుకు రావాలని అని కర్ల ప్రేమానంద్ అన్నారు. ఈ కార్యక్రమం లో బిఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు నల్లఅఖిల్ మరియు కోదాడ నియోజకవర్గ నాయకులు హేమంత్,ప్రణీత్, శివ, సృజన్,కార్తీక్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో కార్మికుల గోస

## ఇందిరమ్మ రాజ్యంలో కార్మికులకు చేసింది శూన్యం

## గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ



మునగాల అక్టోబర్ 16 ప్రజా జ్యోతి

ఈనెల 24 25వ తేదీలలో మహబూబాబాద్ జిల్లా లో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభల గోడపత్రికను మునగాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆవిష్కరించిన గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికుల ను బోసపెడుతున్నదని, ఇందిరమ్మ రాజ్యంలో కార్మికులకు ఒరిగింది ఏమీ లేదని,గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, వైకుంఠధామాలు, పల్లె పకృతి వనాల నిర్వహణతో ప్రభుత్వ కార్యక్రమాలలో పనులు చేస్తున్నారు. ప్రజలకు కరోనా, డెంగ్యూ, మలేరియా లాంటి అంటువ్యాధులు ప్రభలినా, ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా. నిరంతరం సేవలందిస్తున్నారు. అటువంటి కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికొదిలేస్తుం న్నాయి. అట్టడుగు పంచాయతీ సిబ్బందికి సిఐటియు యూనియన్ అండగా నిలబడి అనేక ఆందోళనా-పోరాటాలు, సమ్మెలు చేసి అనేక హక్కులను సాధించి పెట్టింది. ఐనా వారు మరెన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పంచాయతీ సిబ్బందికి నష్టదాయకమైన, పని భారాన్ని పెంచి వారిని బానిసలుగా మార్చే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, జీవో నెం.51 సవరణ, కేటగిరీలను కొనసాగించడం, వేతనాలను 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకరావడం, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, అర్హత కల్గిన వారికి ప్రమోషన్లు ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్, ఇన్స్యూరెన్సు సౌకర్యం, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు, కారోబార్, బిల్ కలెక్టర్లు, గుమస్తాలకు స్పెషల్ స్టేటస్ లాంటి అనేక సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ యూనియన్ మండల అధ్యక్షులు ఎల్ నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు బి గురువమ్మ,కె రేణుక, ఎన్ నాగలక్ష్మి, ఎల్ ఉదయమ్మ, ఎల్ బిక్షం, సిహెచ్ వెంకటేశ్వర్లు,జె తిరపయ్య, ఎన్ దుర్గయ్య, సీతారాములు, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన.... నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు, అక్టోబర్, 16,( ప్రజా జ్యోతి )

మునుగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పి పి సి సెంటర్ పులిపల్పుల, కల్వలపల్లి ,ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రోజున ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్ముకొవాలని దళారులకు అమ్ముకొని మోసపోవద్దు అని . అలాగే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే దాన్యం తేమ శాతం 17% ఉండే విధంగా తాలు,మట్టి,పెళ్లా లేకుండా శుభ్రంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ప్రభుత్వమిచ్చే మద్దతు ధర గ్రేడ్ “ ఏ “ 2389 రూపాయలు సాధారణ 2369 రూపాయలు మరియు సన్న వరి ధాన్యానికి 500 రూపాలు బోనస్ అందిస్తుందని ఇట్టి అవకాశాన్ని రైతులు వినియెగించుకోవాలని రైతులు నిబంధనలను పాటించి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ చేర్మెన్ దోటి నారాయణ, ఎంపిడిఓ యుగేందర్, మానిటరింగ్ అఫిసర్ రేణుక, సంఘ డైరెక్టర్లు సింగం వెంకన్న, నన్నూరి శేఖర్, రెడ్డి,అగ్రికల్చర్ ఏఈఓ నరసింహ భీమనపల్లి సైదులు , సంఘ కార్యదర్శి సుఖేందర్, అశోక్ రెడ్డి, పురుషోత్తం, స్వామీనాథ్ లింగస్వామి, చంద్రశేఖర్ ప్రజా ప్రతినిధులు తాటికొండ సైదులు, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చెయ్యాలి

గుండాల అక్టోబర్ 16( ప్రజా జ్యోతి):

గుండాల మండలంలో ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.గురువారం గుండాలలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనాయని విమర్శించారు.పంటలకు గిట్టుబాటు ధరలు,బోనస్ డబ్బులు,ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు,ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన రెండులక్షల రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయకపోవడంతో పాటు వరి ధాన్యం క్వింటాలుకు ?500 లు బోనస్ ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వైపు ధాన్యం,మరోవైపు పత్తిపంట చేతికోస్తుండటంతో అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అదునుగా భావించిన దళారులు రైతులనుండి అందినకాడికి దోచుకుంటున్నారు.రైతుల ఇబ్బందులను ప్రభుత్వం అర్థం చేసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన గిట్టుబాటు ధరలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చు

**అంగన్వాడీ కేంద్రాల్లో మంచి పౌష్టికాహారం**

**వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుంది**

**గర్భిణులు, బాలింతలకు అవగాహన**

**ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ**

**గుర్రంపుడ్ ,అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)**



సూపర్వైజర్ సువర్ణ గర్భిణులు, బాలింతలతో పాటుగా అయిదేళ్ల లోపు చిన్నారులకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు అని, రక్తహీనతను దూరం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చని గుర్రంపోడు ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ అన్నారు. పోషణ మాసం సందర్భంగా గురువారం గుర్రంపోడి మండలం మోసంగి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు,






గర్భిణీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుతున్న మానవ జీవన క్రమంలో ఆహారం పట్ల సమతుల్యత పాటించడంపై ఎవరికి తగిన అవగాహన లేకపోవడం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకుని ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మంచి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం ద్వారా చక్కటి అవగాహన అందుతుందని, కాబోయే తల్లులు మంచి పోషకాహారం తీసుకుంటూ అనీమియా బారిన పడకుండా ఆహ్లాదకరమైన పరిస్థితులు కల్పించుకోవాలని చెప్పారు. గర్భిణీలు, పాలు ఇచ్చే తల్లులు, మహిళలు పూర్తి స్థాయిలో పోషకాలు అంటే ఆహారం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టి రేపటి రాబోయే రోజుల్లో బావిభారత పౌరులు అవుతారని పేర్కొన్నారు. గర్భిణీలు నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోదక శక్తి పెరుగడంతోపాటు రక్తహీనత, శక్తి, మాంసకృతుల లోపం, అయోడిన్, విటమిన్, ఏ, బీ లోపాలకు గురి కారన్నారు. పౌష్టికాహారంలోపం వల్ల బరువు తక్కువగా ఉండటం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలతోపాటు శ్వాస తీసుకోవడం, గుండె కదలికలు, బుద్ధి మాంద్యం, మృత జననాలు, పిల్లల మరణాలు, పురిటి మరణాలు సంబవిస్తాయని తెలిపారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ఆకుకూరలు, కూరగాయాలు, పండ్లు, ధాన్యాలు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్, గర్భినీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్‌పై హాస్పిటల్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16(ప్రజాజ్యోతి)**

:జమ్మిగడ్డలోని హెల్త్‌పై మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల అక్టోబర్ 19వ తేదీ, ఆదివారం, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించబడనుంది. భారత రాష్ట్రపతి చేత గోల్డ్ మెడల్ అందుకున్న నిపుణ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ మతకాల అపర్ణ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరగనుంది. ఈ శిబిరంలో మూర్ఛ వ్యాధి (ఫిట్స్), మెమరీ లాస్, పక్షవాతం, పార్కిన్సన్ వ్యాధి, మైగ్రేన్ తలనొప్పి, నరాల బలహీనత, చేతులు%–%కాళ్ల నొప్పులు, మెదడు ఇన్ఫెక్షన్లు, నిద్ర సమస్యలు, వెన్నుపూస నొప్పి, మరియు ఇతర మెదడు%–%నరాల సంబంధిత వ్యాధులపై ప్రత్యేక వైద్య సేవలు అందించబడతాయి. డాక్టర్లు ఫీజు లేకుండా రోగులను ఉచితంగా పరిశీలించనున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, నడుము నొప్పులు, వెన్నునొప్పులు, నరాల బలహీనత, షుగర్, బీపీ వంటి సమస్యలకు నిపుణులు అందుబాటులో ఉంటారు. అవసరమైన రోగులకు ఈసీజీ, ఎక్స్‌రే మరియు ఇతర టెస్టులు 50 శాతం తగ్గింపుతో చేయబడతాయి. అదనంగా, ఆరోగ్యశ్రీ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. హాస్పిటల్ యాజమాన్యం తెలిపిన ప్రకారం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత డయాలసిస్ సేవలు, కిడ్నీ చికిత్సలు, అలాగే విరిగిన ఎముకలకు ఉచిత శస్త్రచికిత్సలు కూడా చేయబడతాయి. వివరాల కోసం సంప్రదించవచ్చు:
?? 70759 41757, 99496 41757

# వెల్దేవి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్

**అడ్డగూడూరు16 అక్టోబర్ ( ప్రజా జ్యోతి):%–**

%యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులు ఆరు కాలాలపాటు పండించిన పంటను దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు ప్రభుత్వం మద్దతు ధర ప్రతి ఒక క్వింటాకు 2389 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారురైతులు వడ్ల ధాన్యాన్ని మార్కెట్ కు తీసుక వచ్చిన తరువాత సీరియల్ నెంబర్ వేసి కాంటాలు వేయాలని అన్నారు అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం తడవకుండా చూసుకోవాలని కోరారురైతులు తాడి పత్రిలు(పట్టాలు) అందుబాటులో



ఉంచుకోవాలని రైతులకు మోసపూరితమైన ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారుఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి,వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య,సీఈఓ వెంకటేశ్వర్లు,వెల్దేవి మార్కెట్ ఇన్చార్జి మిట్టగడుపుల మహేష్,వెల్దేవి గ్రామశాఖ అధ్యక్షుడు మంటిపల్లి గంగయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి చిన్న సోమయ్య,రాచకొండ శ్రీను,మోత్కూర్ మార్కెట్ మాజీ డైరెక్టర్ బోడ యాదగిరి, వీరస్వామి,నర్సిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కోటమర్తి జలంధర్,మాజీ వార్డ్ నెంబర్లు చినపాక జగన్,లోడ్ యాదగిరి,సంజీవరెడ్డి,గ్రామ రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల కోసమే రాజగోపాల్ రెడ్డి మద్యంపై నిబంధనలు

**కాంగ్రెస్ నాయకుడు దోనూరు జైపాల్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి) : మునుగోడు ప్రజల కోసమే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం షాపులపై నిబంధనలను సూచిస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి అన్నారు. తక్కువ వయసు ఉన్న వాళ్ళు మద్యం తాగి కుటుంబాలను ఆగం చేసుకుంటున్నారని అందుకే సాయంత్రం నాలుగు గంటల నుంచి 9 గంటల వరకు మాత్రమే వైన్ షాపులు తెరిచి ఉంచాలని ఎమ్మెల్యే కోరుకున్నట్లు తెలిపారు. సిట్టింగ్, బెల్ట్ షాపులను రద్దు, ఊరికి దూరంగా షాపులు పెట్టడం వంటివి ప్రజల కోసమేనన్నారు. ఈ నిబంధనల వల్ల గ్రామాలలో ప్రశాంతత పెరుగుతుందని ప్రజలు అభివృద్ధి చెందుతారని జైపాల్ రెడ్డి తెలిపారు.



# సైబర్ నేరాలపై అవగాహన

**గుండాల అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో యాదాద్రి రూరల్ సీఐ శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతినిత్యం మన మధ్య జరిగే మోసాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలో తిరుగుతు దొంగతనాలకు పాల్పడుతున్నారని కొత్త వ్యక్తులు కనపడిన వెంటనే స్థానిక డయల్100కి కాల్ చేసి తెలియజేయాలని అన్నారు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ నెంబర్ చెప్పండి మీకు ఆస్కీమ్ వచ్చింది ఈ స్కీము వచ్చిందని చెప్పి బ్యాంకు లో మీ డబ్బులు దోసుకుంటారని అన్నారు ప్రతి గ్రామంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు ఈమధ్య తల్లిదండ్రులు చిన్న పిల్లలకు బైకులు ఇచ్చి ప్రమాదం తెచ్చుకుంటున్నారని చిన్నపిల్లలకు బైకులు ఇచ్చినట్లయితే తల్లిదండ్రుల పై కేసు నమోదు అవుతుందని తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల పొగాకు గుట్కా గంజాయి ధూమ పానీయాలకు యూత్ ఆకర్షిస్తున్నారని ఏలాంటి అనుమానం వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియాజేయాలని అన్నారు వీరితోపాటు ఎస్ఐ తేజం రెడ్డి పోలీస్ గ్రామస్తులు పాల్గొన్నారు



# పోలీస్ సిబ్బందికి సిపిఆర్ నిర్వహణపై శిక్షణ

## అత్యవసర సమయంలో సిపిఆర్ ఫలితాలనిస్తుంది

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):**






సూర్యాపేట జిల్లా పోలీస్ సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రభుత్వ వైద్యులచే సిపిఆర్ పై శిక్షణ.సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి మరియు ఏఆర్ డిఎస్పి నరసింహ చారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ప్రమాదాలు జరిగి ఎవరైనా క్షతగాత్రులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న లేదా ప్రాణాలు పోయే సందర్భం ఉన్నప్పుడు అత్యవసరమైన సిపిఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చు అని అధికారులు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న సిబ్బంది అందరికీ సిపిఆర్ పై విడతల వారిగా శిక్షణ ఇస్తామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.జిల్లా పోలీస్ సిబ్బంది అందరూ శిక్షణను సద్వినియోగం చేసుకొని మెలకువలు నేర్చుకోవాలని తద్వారా ప్రమాదాల సమయంలో గుండెపోటుల సమయంలో బాధితులను కాపాడాలని ఎస్పి సూచించారు.ఈ కార్యక్రమం నందు ఏఆర్ సిబ్బంది మరియు జిల్లా వైద్యాధికారి,జిల్లా ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సహకార కుబేర డిపాజిట్ల సేకరణ మహోత్సవ ప్రారంభం



**మునుగోడు, అక్టోబర్, 16, (ప్రజా జ్యోతి )**

మునుగోడు మండల కేంద్రంలోని నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో సహకార కుబేర డిపాజిట్లు సేకరణ మహొత్సవ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన నల్గొండ జిల్లా డిసిసిబి చేర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ 16-10-205 నుండి 30-11-2025 వరకు 222 రోజులు సహకార కుభేర డిపాజిట్లు చేసిన వారికి బ్యాంకు ద్వారా 7.5% మరియు సీనియర్ సిటిజన్ వారికి 8.15% వడ్డీ రేటు అందిస్తుంది. ఇతర వాణిజ్య బ్యాంకుల కన్నా డిపాజిట్ లపై అత్యధికంగా వడ్డీ రేట్లు అందించే ఏకైక బ్యాంకు సహకార కేంద్ర బ్యాంక్ అని తెలిపారు. అదేవిధంగా బ్యాంకు ద్వారా పంట రుణాలు, మార్టిగేజ్ రుణాలు, బంగారం తాకట్టు రుణాలు, వ్యవసాయ భూమి తాకట్టు పెట్టుకొని ఇంటి నిర్మాణము రుణాలు, మరియు మహిళ సంఘాల రుణాలు బ్యాంకు ద్వారా అందిస్తున్నామని మండల ప్రజలు ఇట్టి అవకాశన్ని వినియెగించుకొవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ రాగిని, సూపర్వేజర్ నరేష్,అకౌటెంట్ ఆసినా,ఎమ్ నిఖిత, మరియు సంఘ కార్యదర్శి సుఖేందర్, సిబ్బంది అశోక్ రెడ్డి, పురుషోత్తం, స్వామినాధ్, లింగస్వామి, అటెండర్ రైతులు ఖాతదారులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి యువరైతు మృతి

**మల్లేపల్లి, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):**

అధికారుల నిర్లక్ష్యానికి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన గురువారం రోజున నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన జట్టమని శ్రీను, వెంకటమ్మ దంపతుల కుమారుడు జట్ట మోని వెంకటేష్ తన సొంత ఊర్లో వ్యవసాయ%శీ% చేస్తూ పార్ట్ టైం గా టైల్స్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో గురువారం రోజున ఉదయం తన వ్యవసాయ పొలంలో పని నిమిత్తం వెళ్లాడు. పొలంలో కరెంటు తీగ తెగి పడిపోయిన విషయం గమనించకుండా నడుచుకుంటూ వెళ్లే క్రమంలో కరెంటు తీగ కాలికి తగలడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన యువరైతు జట్టమని వెంకటేశ్. చింతకుంట్ల గ్రామంలో 11 కెవి కరెంటు వైర్లు ఐదారు రోజుల క్రితం కురిసిన వర్షాలకు తెగి దాదాపు పది రోజుల అవుతుందని గ్రామస్తులు విద్యుత్ అధికారులు ఏఈ, మరియు లైన్మెన్ లకు ఎన్నిసార్లు సమాచారం ఇచ్చిన స్పందించకపోవడం వలన కరెంట్ షాట్ తగిలి జెట్టమొని వెంకటేష్ మృతి చెందాడు అని తల్లిదండ్రులు, గ్రామస్తులు మరియు. కరెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే వెంకటేష్ అనే యువకుడు మరణించాడని అధికారులపై



మండిపడుతున్నారు. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు, గ్రామస్తులు మృతదేహాన్ని కొండమల్లేపల్లి నల్గొండ రోడ్లో గల కరెంట్ ఆఫీసులో మృతదేహాన్ని ఉంచి ధర్నా చేపట్టారు. దీంతో కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ కలగజేసుకొని తల్లిదండ్రులకు గ్రామస్తులకు నచ్చచెప్పి ధర్నాను విరమింప చేశారు. తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అజ్మీర రమేష్ పేర్కొన్నారు.

# డిపిఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి

**-విద్యార్థిని చితకబాదిన డి పి ఆర్ పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

**-ప్రభుత్వ నిబంధనకు వ్యతిరేకంగా విద్యార్థిని చితకబాధం చాలా బాధాకారం**

**-కరువైన కనిస సదుపాయాలు**

**-బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

దేవరకొండ, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి) డి పి ఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి అని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని డి పి ఆర్ పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన సందర్భంగా డిపిఆర్ పాఠశాల ఎదుట బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యార్థిని చితకబాదిన డి పి ఆర్ పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి అని ఆయన




డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనకు వ్యతిరేకంగా విద్యార్థిని చితకబాధం చాలా బాధాకారం అని ఆయన అన్నారు. తక్షణమే డి పి ఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనిచో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాం అని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, జమీర్,జగన్,రాఖీ,వెంకటేష్, పరమేశ్ పాల్గొన్నారు.

# బీసీలకు జరిగిన అన్యాయానికి బిజెపి నైతిక బాధ్యత వహించాలి

**బీసీ నేత ధనుంజయ నాయుడు**

**మునగాల అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):**

బీసీలకు జరుగుతున్న అన్యాయానికి బిజెపి పార్టీ నైతిక బాధ్యత వహించాలని ఆ పార్టీలోని బీసీలంతా బయటకు రావాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో ఇటీవల హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికల పట్ల ఇచ్చిన స్టే కు కారణమైన బుట్టం గారి మాధవరెడ్డి వేసిన పిల్ యొక్క ప్రతులను దగ్ధం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన ఈ 78 సంవత్సరాల లో బీసీలు ఓట్లు వేసే యంత్రాలు గానే మిగిలారే తప్ప కనీసం స్థానిక సంస్థల్లో కూడా పోటీ చేసే స్థితి లేకుండా పోయిందని గత పది సంవత్సరాలుగా తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ 33% గా ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్ను 22 శాతం తగ్గించి బీసీలకు ద్రోహం చేసిన ఘనత వహించిన పార్టీగా అవతరించిందని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించి శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వారు ఆ బిల్లును తొక్కి పెట్టి బీసీలకు తీరని ద్రోహం చేశారని పైగా వారే బందులో పాల్గొంటున్నామని ప్రకటించారని,,ఇది చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చిల్లంచర్ల ప్రభాకర్, పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పరుశరాములు, కామల్ల నరసయ్య, ఉప్పల పిచ్చమ్మ ,ఇంటూరి సైదులు, ఎల్.నరసయ్య, బెల్లంకొండ రమేశ్ ,దేశగాని శ్రీను, కీర్తి రామారావు ,గడ్డం వెంకన్న పాల్గొన్నారు



# సిపిఆర్ పై అందరికీ అవగాహన ఉండాలి

## ప్రభుత్వ వైద్యులు కాటమరాజు, సంపత్

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి) : గుండెపోటు వచ్చిన సమయంలో చేయాల్సిన సి పి ఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కాటమరాజు డాక్టర్ సంపత్ లు



తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని



ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలతో కలిసి సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన సమయంలో సిపిఆర్ ఎలా చేసి మనిషిని బ్రతికేలా చేయాలో చేసి చూపించారు. దీనివలన ఆ మనిషిని బ్రతికించే అవకాశం ఉంటుందని తెలిపారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మన్మధ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు వరలక్ష్మి, రాణి, ముజఫర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంద్ ను విజయవంతం చెయ్యాలి

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ

## ఈ నెల 18న రాష్ట్ర బంద్ పిలుపు

### బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగం లక్ష్మి నారాయణ



కనగల్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకొని బీసీల నోటికాడి ముద్దను లాగేసి బీసీ ల మనోభావాలను దెబ్బదీసినందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18వ తేదీన బంద్ ను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ బంద్ లో అన్ని కులసంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛందంగా పాల్గనాలి అన్నారు, అదేవిదంగా వాణిజ్య సంవస్థలు,ఆర్ టి సి బస్సులు, విద్య సంవస్థలు, గవర్నమెంట్ ఆఫీస్ లు, అందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని బంద్ ను విజయవంతం చేయాలనీ కోరారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగం లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో కనగల్ మండల కేంద్రం లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో సింగం లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కులగనన సర్వే ప్రకారం బీసీలకు 56.6శాతం ఉన్నందున జనాభా దమాషా ప్రకారం బీసీ లకు 42% రిజర్వేషన్ లు కల్పించాలని అసెంబ్లీలో అఖిలపక్షం తో ఏకగ్రీవంగా ఆమోదించి చట్టం చేసి రాష్ట్ర లో ప్రతి బి సి బిడ్డా కు న్యాయం చేసే విధంగా పెండింగ్ లో ఉన్న స్థానిక స్థంవస్థల ఎన్నికలకు జి. ఓ 9 తెస్తే కొంతమంది అగ్రవర్ణాల వారు జీర్ణించుకోక కోర్టులలో పిటిషన్ లు వేసి అడ్డుకొని బీసీల నోటికాడి ముద్దను గుంజుకోవడం బీసీల మనోభావాల పై దెబ్బకొట్టలని చూసిన ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడుతే ఊరుకోమన్నారు ఇప్పటికైనా సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో అద్దాల వెంకటయ్య, అంబటి శ్రీనునూనె జానయ్య, చిత్రం నగేష్,కావాలి రమేష్, , జెట్టి శంకర్, చిత్రం భరత్, చిత్రం ప్రవీణ్, జెట్టి రాము, కొత్త నవీన్, వరికుప్పల విష్ణు, సింగం నాగరాజు బీమానాగోని నవీన్ సింగం రవి చిత్రం సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పేదరిక నిర్మూలన సాధ్యం

గరిడేపల్లి,అక్టోబర్ 16,(ప్రజా జ్యోతి):

పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించడానికి విద్యతోనే సాధ్యమవుతుందని హుజూర్‌నగర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గురువారం కీతవారిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(%ూ%) ప్రకారం ప్రతి పౌరుడికి సమాన విద్యా, ఉద్యోగావకాశాలు లభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని,ఇక్కడ చదువుకునే విద్యార్థులు ప్రతిభతో ఉన్నత స్థానాలను సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివితే జీవిత సత్యాలను తెలుసుకుంటారని తెలిపారు.కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా పేదవారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని



వివరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు,ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు,ఏజీపీ సురేష్ కుమార్,న్యాయవాదులు ఉప్పల గోపాలకృష్ణమూర్తి,భూక్య నాగేశ్వరరావు,చనగాని మహేష్, షేక్ సైదా హుస్సేన్,బుడగే నరేష్, దాసరి మోహన్,జుట్టు కొండ సంధ్య,రమణారెడ్డి,వట్టికూటి అంజయ్య,బానోతు శ్రీను నాయక్, పెండెం సాయిరాం గౌడ్,సాముల సురేందర్ రెడ్డి,కీతా వెంకటేశ్వరరావు,కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదా నాయక్,ఎస్ఐ నరేష్, ప్రధానోపాధ్యాయులు సువర్ణ, ఉపాధ్యాయులు పిట్టల నాగేశ్వరరావు,గుండు సతీష్, న్యాయశాఖ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తన్న రెండు లక్షల రుణమాఫీ ఏది

చండూరు అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)

ఎన్నికలలో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీని ప్రక్కన పెట్టి అరకొర రుణమాఫీ సరికాదని, ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని



భారతీయ జనతా కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్వాయి సత్యనారాయణ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ హామీని నమ్ముకుని రెండు సంవత్సరాలుగా చాలామంది రైతులు బ్యాంకుల్లో తమ యొక్క రుణాలు రెన్యువల్ చేసుకోకుండా ఉండిపోయారని దీంతో రైతులపై అదనంగా వడ్డీ భారం పెరిగిపోతుందని కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.రుణమాఫీ గాని రైతుల యొక్క ఆవేదనను ఇకనైనా ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి

మిర్యాలగూడ,అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన శిరిసాల నరసమ్మ (58) బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది.మృతురాలు కూలి పని చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తుంది. బుధవారం కూలి పనికి వెళ్లిన ఆమె సాయంత్రం ఇంటికి తిరిగివచ్చింది. రాత్రి 9 గంటల సమయంలో ఉతికిన బట్టలు ఇంటి ఆవరణలో ఉన్న దండంపై ఆరేస్తుండగా విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. గురువారం ఉదయం గ్రామంలోని తోటి మహిళా కూలీలు నరసమ్మను కూలి పనికి తీసుకెళ్ళేందుకు ఇంటికి వెళ్లి పిలువగా ఎంతకు పలకకపోవడంతో అనుమానం వచ్చి లోపల వెళ్లి చూడగా దండెం వద్ద విగితజీవిగా పడి ఉంది. దీంతో ఆమెను చూసిన కూలీలు స్థానికులకు, చుట్టుపక్కల వారికి సమాచారం అందించారు. నరసమ్మ భర్త ఇటీవల కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఆమె కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు



ఉన్నారు. ఆమె ప్రస్తుతంఒంటరిగానే ఉంటుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు.

# సీపీఆర్ పై అవగాహన చాలా అవసరం

– డివిజన్ సిపిఆర్ ట్రైనింగ్ టిఓటి డాక్టర్. కాటమరాజు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)

ఆకస్మిక కార్డియక్ గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలు రక్షించవచ్చు అని కావున నేటి కాలంలో ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై అవగాహన చాలా అవసరమని చౌటుప్పల్ డివిజన్ సిపిఆర్ ట్రైనింగ్ టిఓటి డాక్టర్ కాటమరాజు అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సీపీఆర్ ట్రైనింగ్ ను చౌటుప్పల్ డివిజన్ సిపిఆర్ ట్రైనింగ్ టిఓటి డాక్టర్ కాటమరాజు ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి మున్సిపల్ సిబ్బంది, ఎంపీడీవో ఆఫీసు సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ, తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, మున్సిపల్ పరిధిలోని ఆశాలు, అంగన్వాడీలకు సిపిఆర్ ఒక్క ఆవశ్యకతపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, మండల విద్యాధికారి ప్రభాకర్, ఉపాధ్యాయులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# ఈనెల 18న జరిగే బీసీల బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

## ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

నల్లగొండ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)



రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18న జరిగే బిసి బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు.గురువారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ.. బీసీల 42 శాతం రిజర్వేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం దృఢ సంకల్పంతో అసెంబ్లీలో కూడా తీర్మానం చేసిందని తెలిపారు. బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ అదృశ్య శక్తులతో కలిసి అడ్డుకున్నాయని విమర్శించారు. 18న జరిగే బీసీ బంద్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తుల కోటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, కెవిఆర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార కుబేర డిపాజిట్ స్కీం ప్రారంభం

## బ్యాంకు డైరెక్టర్ కోడి సుష్మ



చందూరు అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చందూరు నందు నూతనంగా స్పెషల్ డిపాజిట్ స్కీమ్ ఏర్పాటు చేయడం జరిగింది. సహకార కుబేర డిపాజిట్ స్కీంను బ్యాంకు డైరెక్టర్ కోడి సుష్మ గురువారం రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ అనుముల భరత్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క వివిధ రకాలైన రుణాలతో పాటు డిపాజిట్ సేకరణ కూడా ముఖ్యమని ఇట్టి డిపాజిట్ సేకరణ మహోత్సవంలో అందరూ భాగస్వాములు కాగలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సిబ్బందికి సి పి ఆర్ పై అవగాహన సదస్సు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో గురువారం కలెక్టరేట్ సిబ్బందికి సి పి ఆర్ పై





అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.గుండె పని చేయకుండా ఆగిపోయి శ్వాస తీసుకోకుండా స్పృహ కోల్పోయిన వ్యక్తులకు మాత్రమే సి పి ఆర్ విధానం ఉపయోగించాలని గుండె పోటు కు ఈ విధానము ఉపయోగించారాదని సూచించారు.ఇటీవల గుండె పనిచేయకుండా ఆగిపోవటం లాంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని అలాంటి సమయంలో సి పి ఆర్ పై ప్రతి ఒక్కరు కనీస అవగాహన కల్గి ఉండాలని తద్వారా ఎవరైనా ప్రమాదం లో ఉంటే వెంటనే స్పందించి సి పి ఆర్ చేస్తే ప్రాణాలు కాపాడిన వారు అవుతారని తెలిపారు.సి పి ఆర్ చేసేటప్పుడు వ్యక్తి లను బట్టి ఛాతి పై ఒత్తిడి చేయాలని,ఎక్కువ ఒత్తిడి చేయకూడదని స్పష్టం చేశారు.తదుపరి వైద్యులు సృజన,శరణ్య సి పి ఆర్ ఎలా చేయాలో అందరికి అర్ధం అయ్యేలా ప్రాక్టికల్ గా చేసి చూపించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కె సీతారామారావు,డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్,డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,వైద్య ఆరోగ్య సిబ్బంది,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్



చివ్వెంల అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):చివ్వెంల మండలం బిబిగూడెం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారంతో పోలీసుల రైడ్ లో ఆరుగురు పేకాట ఆడుతూ దొరికారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుంకరి సైదులు,కలకోట్ల రవి,పడిదల గురవయ్య, పడిదల సైదులు, కొడమగుండ్ల నగేష్,ఏ దాసు నాగయ్య లను అదుపులోకి తీసుకొని వారి నుండి మూడు వేల రూపాయల నగదు 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.వీరిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని చివ్వెంల ఎస్సై ఐ.మహేశ్వర్ తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుకై టీచర్ల డిప్యూటేషన్ రద్దు చేయాలి

– భీమనపల్లి గ్రామస్తులు సిల్వేరు శేఖర్

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)

ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని టీచర్ల డిప్యూటేషన్ రద్దు చేయాలని మండలంలోని భీమనపల్లి గ్రామస్తులు సిల్వేరు శేఖర్ విన్నవించారు. ఈ సందర్భంగా గురువారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో మండల విద్యాధికారి ప్రభాకర్ కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భీమనపల్లి ప్రభుత్వ పాఠశాల ఇద్దరు టీచర్లను డిప్యూటేషన్ ద్వారా పంపడంతో ఇక్కడ చదువుకొనే విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని వెంటనే విద్యార్థుల జీవితాలను దృష్టిలో ఉంచుకుని టీచర్ల డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరారు. వారిలో గ్రామస్తులు సిల్వేరు శేఖర్, కంటే లింగస్వామి, మాజీ సర్పంచ్ కె.రాములు, పి.వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# నేడు ఖో ఖో క్రీడల టోర్నమెంట్

మునగాల అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)

నేటి నుండి కోదాడ నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ఖో ఖో క్రీడల సెలక్షన్స్ మునగాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మునగాల మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సెలక్షన్లో నియోజకవర్గంలోని ఆయా మండలాల టీమ్లకు ఎంపికైన బాలబాలికలు హాజరయ్యే విధంగా ఆయా మండలాలకు సంబంధించిన బాధ్యులు సహకరించాలని అన్నారు. ఈ క్రీడలను సూర్యాపేట జిల్లా స్కూల్ గేమ్స్ మాజీ కార్యదర్శి ఆజం బాబా మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి మరియు ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# బావిలో పడి వృద్ధుడు మృతి

అడ్డగూడూరు16 అక్టోబర్ ( ప్రజా జ్యోతి):

ఎస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అడ్డగూడూరు మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన కట్కూరి లక్ష్మయ్య తండ్రి చంద్రయ్య జానకిపురం గ్రామం అనే వ్యక్తి కనిపించడం లేదని నిన్నటి రోజు 15 6 2025 బుధవారం రోజున తన కుమారుడి ఫిర్యాదు మేరకు అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేస్ నమోదు చేయడం జరిగింది ఇట్టి కేసు దర్యాప్తులో ఉండగానే, కనిపించకుండా పోయినటువంటి వ్యక్తి కట్కూరి లక్ష్మయ్య 16 6 2025 గురువారం రోజున జానకిపురం గ్రామ శివారులోని బావిలో పడి చనిపోయి కనిపించినాడుఇట్టి శవమును దర్యాప్తులో భాగంగా శవ పంచనామా నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగినది శవ పంచనామా అనంతరం దహన సంస్కారాల నిమిత్తం తమ కుటుంబ సభ్యులకు శవమును అప్పగించడం జరిగింది



# అసంపూర్తిగా కిష్టరాయన పెల్లి రిజర్వాయర్:ఎగిరిశెట్టి అనిత జిల్లా కార్యదర్శి నల్లగొండ భారతీయ జనతా పార్టీ

**చింతపల్లి,అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):**



నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలో అన్న బోయన పల్లి గ్రామము నుండి కిష్టరాయన పెల్లి రిజర్వాయర్ వరకు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగమైన మెయిన్ కాలువ



పనులు అసంపూర్తిగా ఆగిపోయి చాలా రోజులు అవుతుంది, కొన్ని కల్వర్టుల నిర్మాణాలు నామమాత్రంగా జరుపుతూ కాలయాపన చేస్తున్నారు, ఇట్టి విషయమై స్థానిక ఎమ్మెల్యే గారు కల్పించుకొని ఇట్టి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఈ పనుల వైపు చూసే నాయకులే కరువైనారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తగిన నిధులను సమకూర్చి ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు నీళ్లు అందేలా కృషి చేయాలని కోరుతా ఉన్నాము, అదేవిధంగా స్థానికంగా ఉన్న రైతులు పొలాలకు వెళ్లే దారిలో కాలువ గట్టుపై కంపచెట్లతో పూర్తిగా నిండిపోయి రైతుల రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్నాయి కాబట్టి ఇరిగేషన్ కు సంబంధించిన అధికారులు స్పందించి ఇట్టి కాలువ పనులు మరియు కాలువ గట్టులపైన వెళ్లే దారుల మూసుకొని పోయి ఉన్నాయి వాటిని తొలగించవలసిందిగా కోరుతున్నాం.

# బీసీ రిజర్వేషన్ కోసమై కలిసి కొట్లాడుదాం

**బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు భద్రంరాజు కృష్ణ ప్రసాద్**

**మునగాల అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):**

న్యాయపరమైన చట్ట సభల్లో విద్యా, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాలలో జనాభా దామాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు జరిపే బందుకు బిజెపి పార్టీ మద్దతిస్తున్నట్లు సీనియర్ నాయకులు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు భద్రంరాజు కృష్ణ ప్రసాద్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్ ఇవ్వాలని అన్నారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 18 ( శనివారం) జరిగే బందును అందరూ బీసీలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలనన్నారు. బీసీ రాష్ట్ర నాయకులు ఐతరాజు వీరూ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల రాంబాబు ,వాడపల్లి నరేష్ , రి తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు కేజీబీవీ అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉండాలి

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాల్సిన బాధ్యత కేజీబీవీ ల ప్రత్యేక అధికారులపై ఉంది

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ద్వారా ఇంకా మెరుగైన విద్యను అందించాల్సిన బాధ్యత కేజీబీవీ ల ప్రత్యేక అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కేజీబీవీ లపై మండల ప్రత్యేక అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో అదనపు







తరగతి గదులు, కాంపౌండ్ వాల్సు, టాయిలెట్లు, సంపుల నిర్మాణం తదితర పనులకై ఇటీవల మండల ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహించిన సర్వే ప్రకారం పనులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కేజీబీవీ లలో అవసరమైన పనులు, మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, అయితే విద్య విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకూడదని, కె జి బి వి ల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే కేజీబీవీ అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉండాలని అన్నారు. విద్య, వసతులు, భోజనం అంశాలను ఎస్ ఓ లు సవాల్ గా తీసుకోవాలని, ఆదనపు తరగతి గదుల ప్రారంభం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, చిన్న చిన్న పనులు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమన్వయంతో పూర్తి చేసుకోవాలని, కెజిబివిలకు ఇచ్చే చిన్న మొత్తం బడ్జెట్ నుండి చిన్న పనులకు వినియోగించుకోవాలని ఆదేశించారు. ఎం ఎస్ ఓ లు కేజీబీలలో గుర్తించిన అన్ని పనులకు మంజూరు ఇవ్వాలని, అలాగే మంజూరైన పనులన్నిటి పురోగతిని లోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సివిల్ పనులకు సంబంధించి పురోగతిని ఎప్పటికప్పుడు మండల ప్రత్యేక అధికారులకు తెలియజేయాలని కె జి బి వి ఎస్ ఓ లను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు మండలాలు సందర్శించినప్పుడు ఎప్పటికప్పుడు పనులను తనిఖీ చేయాలని తెలిపారు. కాగా జిల్లాలో 27 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో సుమారు 1335 లక్షలతో కాంపౌండ్ వాల్సు, టాయిలెట్లు, సంపులు, అదన తరగతుల వంటి నిర్మాణాలను చేపట్టేందుకు గుర్తించడం జరిగింది. వీటన్నిటిపై తక్షణమే అంచనాలను రూపొందించి పంపించినట్లయితే ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుంది. అదనపు కలెక్టర్లు నారాయణ్ అమిత్, జె. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, డిఈఓ బిక్షపతి, మండలాల ప్రత్యేక అధికారులు, తదితరులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గంధం రామకృష్ణ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది..!

## – ఏఐసిసి మాజీ ప్రధాన కార్యదర్శి బిశ్వరంజన్ మహంతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ):**

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకుడు గంధం రామకృష్ణ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు ఏఐసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, జిల్లా పరిశీలకుడు బిశ్వరంజన్ మహంతి. గురువారం పట్టణంలోని ఏఆర్సి ఫంక్షన్ హాల్ లో జరిగిన గంధం రామకృష్ణ సంతాప సభకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలిసి హాజరై మాట్లాడారు. రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన నాటినుండి తనతో కలిసి పనిచేసిన వ్యక్తి గంధం రామకృష్ణ అన్నారు. తన కుటుంబ సభ్యుల్లో ఒకడిగా ఉండేవారన్నారు. అతని మరణం తమను తీవ్రంగా కలచివేసింది అన్నారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా



ఉంటానన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్ నాయక్, డిసిసి కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, బెజ్జం సాయి, గుండు నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, రుణాల్ రెడ్డి, కొమ్ము శ్రీను, గోదాల జానకి రామ్ రెడ్డి, పలు మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# బంద్ ఫర్ జస్టిస్ ను జయప్రదం చేయాలి



**వలిగొండ అక్టోబర్ 16(ప్రజాజ్యోతి ప్రతినిధి) :**

రేపు నిర్వహించనున్న బంద్ ఫర్ జస్టిస్ ను జయప్రదం చేయాలని బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోనీ స్వర్ణకారుల భవనంలో నిర్వహించిన అఖిలపక్ష పార్టీ లు ,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంద్ ఫర్ జస్టిస్ అనే పిలుపుతో రేపు 18న నిర్వహించనున్న బందుకు వ్యాపార వాణిజ్య సంస్థలు ,విద్యాసంస్థలు సమస్త ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి బీసీలకు న్యాయమైన డిమాండ్ రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, సరిగంజి వీరస్వామి, సిర్పాంగి స్వామి, సుక్క శ్రీకాంత్, శీలం స్వామి, దుబ్బ దానయ్య, ఎల్లంకి మహేష్, పల్లెర్ల రామచంద్ర, రాపోలు పవన్ కుమార్, బాలా చారి, బత్తిని బిక్షపతి, దుబ్బ లింగం, వేల్పుల యాద మల్లయ్య యాదవ్, చిలుకూరి సత్తిరెడ్డి, చెరుకు శివయ్య, బోళ్ళ శ్రీనివాస్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న,పాలకూర్ల వెంకటేష్, గర్దాస్ నరసింహ, కొండూరు సత్తయ్య, బోడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, సోమేష్, బిఎస్పి చేగూరి అజయ్, జువ్వ గోని శంకరయ్య, మస్కు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో పులువురికి గాయాలు

**మఠంపల్లి అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలంలోని పాత దొనబండ తండా గ్రామానికి చెందిన పులువురు గురువారం కుక్కల దాడిలో గాయపడ్డారు. వివిధ పనుల నిమిత్తం వెళ్తున్న సమయంలో వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయని బాధితులు వాపోయారు. గాయపడ్డ వారిని హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి చికిత్స తరలించారు. మఠంపల్లి మండల వ్యాప్తంగా కుక్కలు స్వైరవిహారం చేస్తూ దాడులకు పాల్పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ధాన్యం సేకరణ పై నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి








**ధాన్యం సేకరణకు సంబంధించి కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 9281423653 కు ఫిర్యాదులను తెలియజేయవచ్చు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

2025- 26 వానాకాలం ధాన్యం సేకరణ సందర్భంగా తలెత్తే సమస్యల పరిష్కారానికి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ప్రారంభించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు, సలహాలు, సూచనలను ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 9281423653 కు కాల్ చేసి తెలియజేయాలని లేదా రాష్ట్రస్థాయి లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా 18004250033 కి తెలియజేయవచ్చని ఆమె వెల్లడించారు. జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోలు ఇది వరకే ప్రారంభమైందని కొనుగోలు కేంద్రాలలో ముమ్మరంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అయితే ధాన్యం సేకరణకు సంబంధించిన సమస్యలపై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు, అలాగే రైస్ మిల్లులలో అన్లోడింగ్ సమస్యలు, కొనుగోలు కేంద్రాలలోని సమస్యలు ఈ కంట్రోల్ రూమ్ లోని పైన పేర్కొన్న ఫోన్ నంబర్లకు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెలియజేయవచ్చని చెప్పారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని, ఈ కంట్రోల్ రూమ్ లో పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్,ట్రాన్స్పోర్ట్, రెవెన్యూ,పోలీస్, డిఆర్డిఓ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు విడతల్లో సిబ్బంది కంట్రోల్ రూమ్ లో ఉండి ఫిర్యాదులను స్వీకరిస్తారని, వచ్చిన ఫిర్యాదులు అన్నింటిని రిజిస్టర్లో నమోదు చేయడం జరుగుతుందని, తక్షణమే ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు తెలియజేయడం ద్వారా సమస్యలను పరిష్కరించే ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నారాయణ అమిత్, జే .శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, ఉన్నారు.

# జంక్ ఫుడ్స్, కూల్ డ్రింక్స్ జోలికి వెళ్లొద్దు...!

**చిరుధాన్యాలు, పౌష్టికాహారమే ఆరోగ్యానికి మంచివి**

**- పోషణ మాసం కార్యక్రమం లో సిడిపిఓ రేఖల మమత**

**మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ):**

అనారోగ్యానికి కారణం అవుతున్న జంక్ ఫుడ్స్, కూల్ డ్రింక్స్ జోలికి వెళ్లొద్దని, చిరుధాన్యాలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు సిడిపిఓ రేఖల మమత. గురువారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమం





నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత,రుతుక్రమ పరిశుభ్రత పై బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. శారీరక వ్యాయామం చేస్తూ, సీజనల్ పండ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవటం వలన ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. అనంతరం పౌష్టికాహారం పై వ్యాసరచన నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. విజయ కుమారి, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డి.సి.సి అధ్యక్షుడి ఎంపిక పై అభిప్రాయ సేకరణ

**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓసి ఎవరిని ఎంపిక చేసిన మద్దతిస్తామని, ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజ్ గోపాల్ రెడ్డి**

మునుగోడు, అక్టోబర్, 16, (ప్రజా జ్యోతి )

మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ని ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జన్మతః నేను కాంగ్రెస్ పార్టీ, పుట్టిన నాటి నుండి నా రక్తంలోనే కాంగ్రెస్ పార్టీ ఉంది,కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా ఆస్తుల అమ్ముకొని పార్టీని బ్రతికించడానికి పనిచేసిన కాంగ్రెస్



పార్టీ పేరు చెప్పి ఎక్కడ చెయ్యి చాప లేదు కష్టకాలంలో కమిట్మెంట్తో కాంగ్రెస్ పార్టీ జెండాను బతికించే విధంగా పనిచేసిన రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు వెనకబడే ఉంది దశాబ్దాలుగా మునుగోడు లో అభివృద్ధి జరగకుండా అన్యాయం జరిగింది. ఇప్పటికి ఇంకా అన్యాయం జరుగుతూనే ఉంది ఏఐసిసి పెద్దలు ఎవరిని డిసిసి అధ్యక్షులు గా ఎంపిక చేసిన మాకు అభ్యంతరం లేదు అన్నారు ఈ కార్యక్రమంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ నల్గొండ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ బతికుందంటే అది కోమటిరెడ్డి బ్రదర్స్ వల్లనే రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పేరున్న నేత, ఆయన స్థాయి కి మంత్రి పదవనేది తక్కువే, అంతకు మించిన కేపాసిటీ ఉన్న నేత అధిష్టానానికి మీ ఆవేదనను మీ కోరికను తెలియజేస్తాను నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు కోరికను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్తామని మాట్లాడారు ఈ కార్యక్రమానికి పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మరియు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బురాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సత్తయ్య

నార్కట్ పల్లి, అక్టోబర్ 16( ప్రజా జ్యోతి):

నార్కట్ పల్లి పట్టణానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రిటైర్డ్ ఎండి బురాన్ అకాల మరణం చెందినారు. నార్కట్ పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ వారి పార్థివదేవానికి సందర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, యాసిన్ ఖాన్,మతిన్ భాయ్, సలీం,మేడబోయిన రాంబాబు, మట్టి పెల్లి నాగరాజు,మాదాసు నరసింహ, సర్వర్, వల్లె మల్లికార్జున్, కొమరబోయిన రాజు, దూది మెట్ల వెంకటేశ్వర్లు యాదవ్, పసునూరి చంద్రశేఖర్, నరసింహ పాల్గొన్నారు.



# గర్భిణులు పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి:సిడిపిఓ

మఠంపల్లి అక్టోబర్ 16(ప్రజాజ్యోతి)

గర్భిణీ స్త్రీలు ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సిడిపిఓ వెంకట లక్ష్మీ సూచించారు.మఠంపల్లి మండలంలోని బక్కమంతుల గూడెం సెక్టార్ పరిధిలో ఉన్న కొత్త దొనబండ తండా అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అన్ని పోషక విలువలతో కూడిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న ఆహార పదార్థాలు అయిన పండ్లు,పాలు,గుడ్లు, మొలకెత్తిన గింజలు, జొన్న రొట్టెలు,ఆకు కూరలు,కూరగాయలు ప్రతి నిత్యము మనం తీసుకునే ఆహారంలో ఉండేలా చూసుకో వాలని అన్నారు.ప్రతినిత్యం ఎదుగుతున్న పిల్లలు,గర్భిణీ స్త్రీలు కడుపులో ఉన్న బిడ్డకు,తనకు ఎక్కువ మోతాదులో పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచిం చారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,ప్లాస్టిక్ వలన కూడా చాలా అనారోగ్యానికి గురవు తున్నామని పోషణ ఆరోగ్యం మీద అవగాహన కల్పించి,పోషణ మాసం పైన ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ శ్రీలిఖిత, ఐసిడిఎస్ సూపర్ వైజర్ నిర్మల, మాజీ సర్పంచ్ విజయబాల నాయక్,కార్యదర్శి నరేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, బక్కమంతుల గూడెం సెక్టార్ పరిధిలో అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎమ్ లు,ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# అగ్నిమాపక కేంద్రంలో అవినీతి తిమింగలం

**ఫైర్ ఆఫీసులో దీపావళికి ముందే పేలిన టపాసులు**

**8 వేలు లంచం తీసుకుంటు ఏసీబీకి దొరికిన ఫైర్ అధికారి**

**ఫైర్ ఎస్సై సత్యనారాయణ పై గతంలో కూడా అనేక ఆరోపణలు**

**ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే టోల్ ఫ్రీ 1064 కి కాల్ చేయండి**

**ఏసీబీ డిఎస్పీ జగదీష్ చంద్ర**

నల్గొండ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)



దీపావళి పండగ సందర్భంగా నల్లగొండలో క్రాకర్స్ షాప్ పెట్టాలన్న అనుమతులు తీసుకోవాలన్న ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ కావాలి. అందుకు అగ్నిమాపక కార్యాలయం నుండి సత్యనారాయణ అనే ఫైర్ స్టేషన్ అధికారి డబ్బులు డిమాండ్ చేశాడు అని ఫిర్యాదుదారుడు నల్లగొండ అవినీతి శాఖ అధికారులను కలవడంతో రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఇదే విషయమై నల్లగొండ అవినీతి శాఖ డిఎస్పీ జగదీష్ చంద్ర మాట్లాడుతూ.. గతంలో కూడా ఎమిరెడ్డి సత్యనారాయణ మీద అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి అని తెలిపారు. తాత్కాలికంగా బాంబుల షాప్ పెట్టుకోవడానికి అనుమతికి సత్యనారాయణ అనే ఎస్సై రూ. 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారని అన్నారు. రూ. 8 వేలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా నాగార్జున కళాశాలలో పట్టుకున్నట్లు వారు తెలిపారు. రేపు నాంపల్లిలో ఉన్న ఏసీబీ కోర్టులో అప్పగిస్తామని వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే టోల్ ఫ్రీ 1064 కి కాల్ చేయండి అని పేర్కొన్నారు. అలాగే ఫేస్బుక్, ట్విట్టర్ ద్వారా కూడా సంప్రదించండి అని తెలిపారు. ఇంకా కార్యాలయంలో సోదాలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# క్లాస్ మెంట్ చనిపోయిన తనకుతురు పెళ్లికి హార్దిక సాయం చేసిన స్నేహ బంధం

నార్కట్ పల్లి, అక్టోబర్ 16 ( ప్రజా జ్యోతి ):

మండలంలో చిన్న నారాయణపురం కు చెందిన కీ,శే" సిగ స్వామి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో కాలం చేశారు. తన కూతురు పెళ్లి విషయం తెలుసుకున్న మిత్రులందరికీ వారి నివాసానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో, వార్త బందారు రాంబాబు, బాశెట్టి శ్రీనివాస్, సిగ యాదయ్య గౌడ్, పైళ్ళ రామ్ రెడ్డి నడింపెల్లి వెంకన్న , కుందూరు మోహన్ రెడ్డి, బందారు శ్రీనివాస్. టీజీ లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

